మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 4 జూలై 2024 పేజీలు 8

# కల్వకుర్తిలో డబల్ ధమాకా..! అక్రమ వెంచర్లపై చర్యలేవి..?

- డబల్ రిజిస్ట్రేషన్లతో ప్రజలను మోసం చేస్తున్న రియల్ వ్యాపారులు
- వెంచర్ల పరిశీలనకే పరిమితమైన అధికారులు
- అధికారుల తీరు పట్ల విమర్శలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణ కేంద్రం, మండల పరిధిలో వెలసిన అక్రమ వెంచర్లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అధికారులే పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ వెంచర్ లకు తెరలేపిన కొందరు రియల్ వ్యాపారులు అధికారుల అండదండలతో ధనార్జనే లక్ష్యంగా అక్రమ వెంచర్ల ను ఏర్పాటుచేసి సొమ్ము చేసుకున్నారు, కొందరు రియల్ వ్యాపారులు ప్లాట్లను డబల్ రిజిస్ట్రేషన్లు చేసి అమాయక ప్రజలను నట్టేట ముంచుతున్నారు, రూపాయి, రూపాయి కూడబెట్టుకున్న డబ్బులతో ప్లాట్లు కొనుగోలు చేసిన కొందరికి డబల్ రిజిస్ట్రేషన్లు కావడంతో కంగు తింటున్నారు, ఎవరికి చెప్పాలో తెలియక రోడ్డున పడుతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని చెప్పవచ్చు, అధికారుల దృష్టికి వచ్చిన అక్రమ వెంచర్లను, డబల్ రిజిస్ట్రేషన్లను గుర్తిస్తే బాధితులకు అన్యాయం జరగదని ప్రజలు పేర్కొంటున్నారు, ఇంత తతంగం జరుగుతున్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడం గమనార్హం, అక్రమాలకు పాల్పడే రియల్ వ్యాపారులు తమ అక్రమాలు కప్పిపుచ్చాలని, కొందరి అధికారులను కలిసినట్లు తెలిసింది, సదరు రియల్ వ్యాపారుల ఆఫీసుల వద్ద ప్లాట్ల కొనుగోలుదారులు తమ ప్లాట్లను తమకు రిజిస్ట్రేషన్లు చేయాలని, ఒత్తిడి చేస్తున్నారని సమాచారం, రియల్ వ్యాపారులు ఏదో ఒక సాకు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు, మీ ఫ్లాట్లు మీకే అవుతాయి, మీరు అధైర్య పడాల్సిన అవసరం లేదు అంటూ మాయ మాటలు చెబుతూ మభ్యపెడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 54/ ఏ వెంచర్ లో మున్సిపాలిటీకి సంబంధించిన 14వందల గజాల స్థలాన్ని మిగతా 2లో





# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** బుధవారం జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఐ.సి.యు పురుషుల, స్త్రీల శస్త్ర చికిత్స వార్డ్,ఇంజెక్షన్ వార్డ్,దంత విభాగం,అల్ట్రా సౌండ్ స్కానింగ్ రూం, సెంట్రల్ లేబరెటరీ, డీఆడిక్షన్ సెంటర్, గైనకాలజీ విభాగం,వార్డలను కలియ తిరిగి పరిశీలించారు.ఆసుపత్రి డాక్టర్ లు,రోగులతో మాట్లాడారు. ఆసుపత్రి లో విధులు నిర్వర్తించే డాక్టర్ లు,వైద్య సిబ్బంది హాజరు,మానిటరింగ్ ఎలా చేస్తున్నారు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. డీ అడిక్షన్ సెంటర్ లో సైకి యాట్రి విభాగంలో డాక్టర్ లు,సిబ్బంది గురించి,ఇక్కడ ఎటువంటి కేసులు వస్తాయి తెలుసుకున్నారు. గైనకాలజీ విభాగం లో రోజు ఎంత మంది వస్తున్నారు.ఎటువంటి కేసులు వస్తున్నాయి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ను అడిగి తెలుసుకున్నారు.నేరుగా వచ్చే రోగులతో పాటు, పి.హెచ్.సి.,సి.హెచ్.సి నుండి రిఫర్ చేసిన కేసులు వస్తాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 450 బెడ్ లు ఉండగా రోగుల సంఖ్య పెరిగినందున పారిశుధ్య,సెక్యూరిటీ సిబ్బంది సంఖ్య పెంచాలని కలెక్టర్ ను కోరారు.%హచీజఖ% విభాగం లో డెలివరీ తర్వాత శ్వాస సమస్య,తక్కువ బరువు,నెలలు ముందు జన్మించిన శిశువులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి లో అవసరమైన సదుపాయాల కోసం ప్రతి పాదనలు సమర్పించాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.కలెక్టర్ తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జీవన్, గైనాకాలజీ హెడ్ డా.రాధ, అర్.ఎం. ఓ.లు డా.దుర్గ, డా. శిరీష, డా.భాస్కర్ నాయక్,సి.హెచ్. ఓ రాము నాయక్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సాదత్ అలీ తదితరులు ఉన్నారు.

# లక్ష్యం మేరకు విరివిగా రుణాలను అందజేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** అర్హులైన రైతులకు, ప్రాధాన్యత రంగాలకు లక్ష్యం మేరకు విరివిగా రుణాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డిసిసి/డిఎల్ఆర్సి జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు పంట అనుబంధ రుణాలు, ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్యా, గృహ రుణాలతో పాటు ఇతర ప్రాధాన్యత రుణాలను అర్హులైన పేద ప్రజలకు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 59 బ్యాంకులు ఉన్నాయని, కేటి దొడ్డిలో మరొక నూతన బ్రాంచి ఏర్పాటు కొరకు చర్యలు చేపట్టాలన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ లక్ష్యం 170 కోట్లు కాగా, 216 కోట్ల రుణాలు అందజేసి 127 శాతం లక్ష్యం సాధించి రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిచినందుకు జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు, డిఆర్డిఓ అధికారులకు అభినందనలు తెలిపారు. ఇదేవిధంగా గత వార్షిక సంవత్సరంలో పంట రుణాలు, ప్రాధాన్యతరంగాలు, విద్యా రంగాలలో ఆశించినంతగా రుణాలు అందజేయలేకపోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని జడ్పీచైర్‌పర్సన్ సరితతో కలిసి కలెక్టర్ రూ.5251.08 కోట్ల లక్ష్యంతో ఆవిష్కరించారు. వ్యవసాయ రంగానికి 4191.23 కోట్లు, మధ్య, చిన్నతరహా పరిశ్రమలకు రూ. 474.47 కోట్లు, ప్రాధాన్యతా రంగాలకు రూ. 4821.77 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు 156.07 కోట్లు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ. 4675.42 లక్ష్యం కేటాయించగా, 2703.46 రుణాలను అందజేసి 57.82 శాంతం మాత్రమే లక్ష్యం సాధించడం జరిగిందని తెలిపారు. 2016-17 సంవత్సరం నుండి పెండింగ్‌గా ఉన్న యూసీ లను వెంటనే క్లియర్ చేసి యస్సి విద్యార్థులకు రుణాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత, డి ఆర్ డి ఓ మరియు ఇన్చార్జ్ అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్ ) నర్సింగరావు, ఎల్ డి ఎం అయ్యపురెడ్డి, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, ఆర్బిఐ ఎల్డిఓ పృథ్వి ఫాల్గొనీ, వివిధ శాఖల సంబంధిత అధికారులు, బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## రూ.8వేలు లంచం తీసుకుంటు

# ఏసీబీకి పట్టుబడిన తహసీల్దార్

- 15 గుంటల భూమి నాళ కన్వర్షన్‌కు రూ.15వేలు డిమాండ్
- అన్ని అనుమతులు ఉన్నా లంచం ఇవ్వాల్సిందేనన్న తహసీల్దార్
- తహసీల్దార్ ఇంట్లో సోదాలు చేసిన నల్గొండ జిల్లా ఏసీబీ అధికారులు
- మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, గోపాల్‌పేట, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల తహసీల్దార్ ఎస్. శ్రీనివాసులు బుధవారం సాయంత్రం రూ.8వేలు లంచం తీసుకుంటు రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గోపాల్‌పేట మండలం జింకలబండ తాండకు చెందిన మూడావత్ పాండు తన భార్య రాత్లావత్ సౌందర్యకు పొలికెపాడు గ్రామంలోని సర్వే నంబర్ 120లో 30 గుంటల వ్యవసాయ పొలం ఉంది. అందులో 15 గుంటల వ్యవసాయ పొలాన్ని నాళ కన్వర్షన్ చేసుకునేందుకు జూన్ 20వ తేదీన మీసేవలో తహసీల్దార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నాడు. అందుకు సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకువెళ్లి తహసీల్దార్ కు ఇవ్వగా ఆయన రూ.15వేలు లంచం డిమాండ్ చేశాడు. తాను పేదవాడినని, అంత ఇచ్చుకోలేనని చెప్పిన తహసీల్దార్ వినిపించుకోలేదని ఒకటి, రెండు పర్యాయాలు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఆయనను బతిమిలాడడంతో రూ.8వేలకు ఒప్పందం కుదుర్చుకొని జూలై 2వ తేదీన మూడావత్ పాండు మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో బుధవారం ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్, సీఐలు లింగస్వామి, అబ్దుల్ ఖాదర్ జిలానీ మరో 10 మంది ఏసీబీ పోలీస్ సిబ్బంది బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో గోపాల్‌పేట తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. బాధితులు మూడావత్ పాండు, తహసీల్దార్ ఎ. శ్రీనివాసులుకు ముందుగా ఒప్పందం ప్రకారం రూ.8వేలు లంచం ఇచ్చి బయటకు వస్తు తమకు సైగలు చేయగా వెంటనే ఏసీబీ అధికారులు తహసీల్దార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన తహసీల్దార్ గత అసెంబ్లీ ఎన్నికల బదిలీలో భాగంగా గోపాల్‌పేట తహసీల్దార్‌గా విధుల్లో చేరారు. గోపాల్‌పేట మండల కేంద్రంలోనే ఒక ఇంటిని అద్దెకు తీసుకుని అక్కడే ఉంటున్న తహసీల్దార్ ఇంట్లో నల్గొండ జిల్లాకు చెందిన సీఐలు రామారావు, వెంకట్రావ్ లు తహసీల్దార్ ఇంట్లో బుధవారం రాత్రి వరకు సోదాలు జరిపారు. డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని , తహసీల్దార్ శ్రీనివాసులును అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరుచనున్నట్లు డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ తెలిపారు.

# కల్వకుర్తిలో డబల్ ధమాకా..!
# అక్రమ వెంచర్లపై చర్యలేవి..?

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ నేత, ఓ కౌన్సిలర్ భర్త ప్లాట్లుగా చేసి ఆక్రమించుకున్న విషయం అందరికీ తెలిసిందే, ఆ వెంచర్ పై మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు, ఎక్కడ వేసిన గొంగడి అన్నచందంగా అధికారుల తీరు ఉంది. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ శివారులోని సర్వేనెంబర్ 342, 343, 344, 345, 346లో 20 ఎకరాల్లో సింగపూర్ పేరిట ఏర్పాటు చేసిన వెంచర్ పరిశీలనకే పరిమితమైంది, ఆ వెంచర్ లో కొన్ని ప్లాట్లను బై నెంబర్లు ఏర్పాటు చేసి విక్రయించారని సమాచారం, అందులో కొన్న కొంతమందికి ప్లాట్లు రిజిస్ట్రేషన్ కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిసింది, విషయం తెలిసిన ప్పటికీ వెంచర్‌పై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు, అధికారులను అడిగిన పొంతన లేని సమాధానం చెబుతూ దాటవేస్తున్నారు. అదేవిధంగా కుర్మిద్ద శివారులోని సర్వేనెంబర్ 33, 34, 35, 36, 37 వంద ఎకరాల్లో ఏర్పాటు చేసిన సింగపూర్ వెంచర్ లో అనేక అక్రమాలు జరిగాయి, జీపి కి ఇవ్వాల్సిన 10 శాతం భూమిని కూడా కొందరు మాయం చేశారు, ఈ వెంచర్ కు అధికారులే అండగా ఉండి నడిపించారని ఆరోపణలు ఉన్నాయి, ఇప్పటివరకు అధికారులు ఆ వెంచర్ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. అదే శివారులో గల సర్వేనెంబర్ 25,26,27 లో సింగపూర్ పేరిట ఏర్పాటు చేసిన 30 ఎకరాల వెంచర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లుగా చేసి స్కీం ద్వారా విక్రయిస్తున్న విషయం తెలిసిందే, ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేశారని అధికారుల పరిశీలనలో తేలినప్పటికీ ఇప్పటివరకు ఆ వెంచర్ పై ఇలాంటి చర్యలు తీసుకోలేదు, ఆ వెంచర్ పై సంబంధిత శాఖ అధికారులు, డిఎల్పి ఓ శ్యాంసుందర్, ఎంపీఓ దేవేందర్ ను చరవాణిలో సూర్య ప్రతినిధి సంప్రదించగా అందుబాటులోకి రాలేదు, అదేవిధంగా అక్రమంగా ఏర్పాటు చేసిన కొన్ని వెంచర్లలో డబల్ రిజిస్ట్రేషన్లు అయ్యాయని ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి, అక్రమ వెంచర్లను, డబల్ రిజిస్ట్రేషన్లు చేసే అక్రమార్కులను ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా అధికారులు దృష్టి సారించి కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## తాసిల్దార్ ఆఫీస్ ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** మహ్మదాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ వి జయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తుల సవరణ తీరుపరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రద్దీ తగ్గించేందుకు అదనపు కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. తహసిల్దార్ కార్యా లయం లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పై సమీక్షించారు. 21దరఖాస్తులు పెండింగ్ లో నున్నట్లు,వాటిని త్వరితంగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు. పాఠశాల 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. బాగా చదివి పరీక్షలలో మంచి మార్కుల తో ఉత్తీర్ణులు కావాలని కలెక్టర్ ఉద్బోదించారు.పాఠశాల ఆవరణ లో పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహశీల్దార్ తిరుపతయ్య ఉన్నారు.

## అభివృద్ధి, సేవల పై సమావేశాలు నిర్వహించిన జిల్లా పరిషత్

### - సమావేశంలో పాల్గొన్న జిల్లా వివిధశాఖల అధికారులు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** బుధవారం జిల్లా పరిషత్ చైర్పర్సన్ కె.వనజ ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన రెండవ స్టాండింగ్ కమిటీ (గ్రామీణ అభివృద్ధి), నాల్గవస్టాండింగ్ కమిటీ (విద్య మరియు వైద్య సేవలు ) సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా 12 లక్షల మొక్కలను లక్ష్యంగా పెట్టుకున్నందున వాటిని నాటి సంరక్షించాలని, డిఆర్డిఏ పిడిని చైర్పర్సన్ కోరారు.. మిషన్ భగీరథ ఇంట్రా లో భాగంగా ఇంకా మిగిలిపోయిన పనులనుపూర్తి చేయాలని చైర్పర్సన్ ఆదేశించారు.. మూడవ స్థాయి సంఘం (వ్యవసాయం) సమావేశం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గౌని సురేఖ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కేజీబీవీలో,పాఠశాలలో శుభ్రమైన త్రాగునీరు, పారిశుధ్యం లోపాలు లేకుండా చూసుకోవాలని నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు..ఆరోగ్యశాఖ విషయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపిని పెంచాలని, పల్లె దవఖానాలో ఫర్నిచర్, మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు శ్రీ తాజుద్దీన్, జిల్లా పరిషత్ సీఈవో రాజేశ్వరి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే స్త్రీ మరియు శిశు సంక్షేమ ఐదవ స్థాయి సమావేశం నర్వ జడ్పిటిసి శ్రీమతి జ్యోతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో నారాయణపేట జడ్పిటిసి అంజలి ఊట్కూర్ జెడ్పిటిసి అశోక్ కుమార్ గౌడ్ పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో సంబంధిత జిల్లా శాఖల అధికారులు తదితరలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకై సమిష్టిగా కృషి చేద్దాం - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మాదక ద్రవ్యాల రవాణా, అమ్మకాలపై నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి మాదకద్రవ్య నిరోధక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎక్సైజ్, విద్యాశాఖ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, డి ఎం చ్ ఓ, అగ్రికల్చరల్, పోలీస్, వివిధ శాఖల అధికారులతో మత్తు పదార్థాల నివారణ, పండించడం, రవాణా పై తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి ఉత్పత్తి, రవాణా వినియోగంపై కమిటీ సమావేశ అధికారులు పటిష్ఠ నిఘా పెట్టి నాగర్ కర్నూల్ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు.. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా అరికట్టడానికి పోలీస్ యంత్రాంగం పటిష్ఠ ఏర్పాట్లు నిర్వహిస్తోందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖాధికారి రోహిత్ గోపిడి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్, జిల్లా ఎక్సైజ్ అధికారిని, ఇతర పోలీసు, విద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి సర్పంచుల సన్మాన సభా ఏర్పాటు చేసిన ఎంపిపి, ఎంపీడీఓ



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ప్రజాప్రతినిదుల పదవీకాలం నేటితో ముగుస్తున్న సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి బక్క నర్సప్ప ఎంపీడీఓ శ్రీధర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండల ఎంపిపి బక్క నర్సప్ప ఎంపీడీఓ శ్రీధర్ వైస్ ఎంపిపి దామోదర్ రెడ్డి జెడ్పీటీసీ లావణ్య లు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో సహకరించిన ప్రతి గ్రామ ఎంపిటిసి లు సర్పంచ్ లందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు మునుముందు కూడా ఇలాగే వచ్చే నూతన ప్రజాప్రతినిధులకు సహకరిస్తూ మన మండలాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని కోరారు కార్యక్రమంలో మండల లోని ఆయా గ్రామాల ఎంపీటీసీలు కిషన్ రావు సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుభాష్ మండల అధికారులు తహశీల్దార్ జయ రాములు ఎంపీఓ వేణుగోపాల్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ పుట్టి ఈదప్ప పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తూ మారుమూల ప్రాంతాల వారికి నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నదని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం రాత్రి లింగాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సిబ్బంది నివాస గృహముల భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు చేస్తూనే ప్రభుత్వ వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులను కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించుటకు చర్యలు చేపట్టిందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలు అందించుటకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తున్నదని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అందిస్తున్న సేవలను ప్రజలకు తీసుకెళ్లి వినియోగించుకునే విధంగా కృషి చేయాలని వైద్య సిబ్బంది, ఆశలను సూచించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేసిన పడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆయన అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాలలోని ఆసుపత్రిలో మౌలిక వసతులను కల్పించి వైద్య సేవలను మరింత విస్తృత పరచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అనంతరం భవన సముదాయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, డిఎంహెచ్వో డాక్టర్ సుధాకర్ లాల్ ,స్థానిక వైద్య అధికారులు డాక్టర్ శివశంకర్,డాక్టర్ సుష్మారెడ్డి, డాక్టర్ రేఖా రాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ ,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేసే వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారు : ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ

### - పదవి కాలం ముగుస్తుండడంతో జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం



**లింగాల,మేజర్ న్యూస్ :** ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసే వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని, పదవులు శాశ్వతం కాదు ప్రజాసేవే శాశ్వతమని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం రాత్రి లింగాల మండల పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి ఎంపీటీసీల పదవీకాలం ముగిస్తుండడంతో నిర్వహించిన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవి కాలం పూర్తి చేసుకున్న జడ్పిటిసి నేజమ్మ, ఎంపీపీ లింగమ్మ, వైస్ ఎంపిపి నారాయణ గౌడ్ మండలంలోని వివిధ మండల ప్రాదేశిక సభ్యులను సన్మానించారు. జెడ్పిటిసి ఎంపిటిసిల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో తిరిగి ప్రజాసేవకు పునరాంకితం కావాలని అన్నారు. పల్లెల ప్రగతి తోనే దేశం పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాలలో సుపరిపాలనందిస్తూ పల్లె ప్రగతికి పాటుపడే ప్రజాప్రతినిధులకు ప్రజలు అండగా నిలుస్తారని అన్నారు. అన్ని బలాల కన్నా ప్రజా బలం గొప్పదని ప్రజా బలాన్ని పొందినవాడు నిజమైన నాయకుడని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జిల్లా, మండల ప్రాదేశిక సభ్యులు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అట్టడుగున ఉన్న నిరుపేదలకు అందే విధంగా పని చేస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలిచిన వారి సేవలను కొనియాడారు. ప్రజలకు ఎంత సేవ చేసినా తక్కువేనని, ప్రజాసేవ నిరంతర ప్రక్రియగా మార్చుకున్న నాయకుడికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అధికార దర్పానికి తావు లేకుండా నిష్పక్షపాతంగా ప్రజలకు చేసేవారిని ప్రజలు చిరకాలం గుర్తించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లింగమ్మ ,జెడ్పిటిసి నెజమ్మ, వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఎంపీడీవో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాకు తరలి వెళ్లిన హాస్పిటల్ కార్మికులు

### - జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు




**గద్వాల మేజర్ న్యూస్ :** కార్మికులపై కాంట్రాక్టర్ల వేట్టిచాకిరీ,వేధింపులును మానుకొని, ఆకార ణంగా విధుల నుండి తొలగించడం ఆపాలని,జి ఓ నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తు తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో గద్వాల నుండి తరలి వెళ్లడం జరిగింది. హాస్పిటల్ కార్మికుల హక్కుల కై హైదరాబాదులోని డిఏంఏ కార్యాలయం ముందు జరుగుతున్న మహా ధర్నాకు జోగులాంబ గద్వాల జిల్లా హాస్పిటల్ నుండి అధిక సంఖ్యలో వాహనాల్లో తరలి వెళ్లడం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆంజనే యులు జెండా ఊపిన అనంతరం వాహనాల్లో కార్మికులు బయలు దేరడం జరిగింది. ఈసందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ స్వీపర్స్ , సెక్యూరిటీ, పేసెంట్ కేర్ కార్మికులపై కాంట్రాక్టర్లు వేధింపులు చేస్తూ అనవసరంగా విధుల నుంచి తొలగిస్తున్నారని ప్రభుత్వ టెండర్ల ప్రకారం జీతాలు, పి ఎఫ్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇలాంటి ఏజెన్సీ లపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోని సంస్థను బ్లాక్ లిస్టు లో పెట్టాలని డిమాండ్ చేశారు. 140బెడ్లకు చేసే పనిని 220బెడ్లకు కార్మికులతో వెట్టి చాకిరీ చేయస్తూ జీతాలు కూడా తక్కువగా ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులకు జరుగుతున్న అన్యాయం పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సరైన సెలవులు లేకుండా, కార్మికుల స్వేచ్ఛను హరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా పై డిమాండ్ల పరిష్కారం కోసం హైదరాబాద్ కోఠి లోని డి ఎం ఈ ఆఫీస్ ముందు మహా ధర్నా చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు బుల్లెట్ వెంకట్ రెడ్డి, హాస్పిటల్ సూపర్ వేజర్స్ బాషా, నాగరాజు, సెక్యూరిటీ పర్శ, లక్ష్మణ్, అమరేష్,జగదీశ్,అంబు లెన్సు డ్రైవర్ మతిన్, ఆంజనేయులు, సువర్ణ, స్వీపర్స్ చామంతి, దేవమ్మ, నాగేంద్రమ్మ, రంగస్వామి, మహేశ్వరీ, చిట్టెమ్మ, కుర్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీటితో ముంపుకు గురవుతున్న మురికివాడ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఇందిరా కాలనీలో రోజురోజుకు మురుగు నీరు సమస్య పెరుగుతూనే ఉందని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఆంజనేయులు మహారాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని కాలువల ద్వారా వచ్చే మురుగునీరు ఒక దగ్గర చేరి నిల్వ ఉంటుందని, మున్సిపాలిటీ వారు మురుగు నీరు సాఫీగా పోకుండా డిస్పెంటల్ మట్టిని అడ్డుగా వేయడం వల్ల నిరంతరం వచ్చే మురుగు నీరు భూమి ఉపరితలానికి ఎగబాకి అక్కడ ఉన్న కాలనీలోని వాకిళ్లలోకి, ఇళ్లల్లోకి చేరే అవకాశం రోజురోజుకు పెరుగుతూనే ఉందని, ఆ మురుగునీరు ద్వారా కాలనీలోని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. నిల్వ ఉన్న మురుగునీరు ద్వారా దోమలు అధికమై ఆ కాలనీ ప్రజలకు డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, మురుగు ప్రాంతాలలో విష సర్పాలు సంచరిస్తున్నాయని ఆయన అన్నారు. రాత్రి వేళల్లో విష సర్పాలు ఇళ్లల్లోకి వచ్చే ప్రమాదం కూడా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో కాలనీవాసులు అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న ఈ సమస్యను పరిష్కరించే నాథుడే లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి ఆ కాలనీ ప్రజలు రోగాల బారిన పడకుండా విష సర్పాల ద్వారా ప్రాణ నష్టం జరగకుండా న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేడు రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నేడు కల్వకుర్తి పిఎసిఎస్ భవనంలో మధ్యాహ్నం రెండు గంటలకు రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఉంటుందని పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిఎసిఎస్ సంఘం పరిధిలోని కల్వకుర్తి, ఊరుకొండ మండలంలోని సంఘ సభ్యులుగా ఉన్న రైతు సోదరులు అత్యవసర మహాజనసభకు హాజరు కావాలని పేర్కొన్నారు, నాగర్ కర్నూల్ రోడ్, బీసీ హాస్టల్ పక్కన నూతనంగా నిర్మించిన పిఎసిఎస్ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు విధిగా హాజరుకావాలని కోరారు.

## మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్



**అమ్రాబాద్ మేజర్ న్యూస్** నేడు మన్ననూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో అందుతున్న వైద్య సేవల అమలుపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సబ్ సెంటర్లల్లో అందుతున్న సేవల ప్రగతి రికార్డులను పరిశీలించి, మరింత బాధ్యతతో పని చేయాలని వాతావరణ మార్పులవల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అన్ని గ్రామాలలో నీటి నిల్వ లేకుండా చూడాలని, ప్రతి ఒక్కరికి పరిసరాల పరిశుభ్రతపై అవగహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.పి. ఓ. రేణయ్య, స్థానిక వైద్య అధికారి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి

### సైబర్ సెక్యూరిటీ వింగ్ ఇన్స్పెక్టర్ రాజు ఐజ ఎస్సై విజయ్ భాస్కర్




**ఐజ మేజర్ న్యూస్ :** సాంకేతిక పరిజ్ఞానం తో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని, డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్తగా ఉండటం మంచిదని సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ రాజు ఎస్ ఐ విజయభాస్కర్ ప్రజలకు సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ బ్యూరో అధ్వర్యంలో ఐజ పట్టణంలో ప్రజలకు సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ రాజు, ఐజ ఎస్సై విజయ్ భాస్కర్ సైబర్ నేరాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి ఎన్సిఆర్పి పోర్టల్ ( డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్ జిఓవి.ఇన్ లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రెవిన్యూ చట్టాన్ని శాస్త్రీయంగా అమలు చేయాలి

### - రాష్ట్ర దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్నకొత్త రెవిన్యూ చట్టాన్ని శాస్త్రీయంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయాంలో ప్రవేశపెట్టిన ధరణి ద్వారా సర్వే నెంబర్లలో మార్పు విస్తీర్ణం లో మార్పు అలాగే ఒకరి పేరు ఉన్న సర్వే నెంబర్ వేరొకరి పేరు మీద అలాగే ధరణి కంటే ముందు పాత రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చేయించుకున్న భూమి ఆస్వాదినా తనఖ దస్తావేజులు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ, అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ స్వాధీనపు దస్తావేజు ఇటువంటివి ఏవి కూడా అమలు కాక ఇలా ఎన్నో తప్పులు గత ధరణిలో జరిగిందని ఆయన తెలిపారు.ఎంతో విలువైన భూమి ఆస్తులకు సంబంధించిన చట్టాల అమలు చేసేటప్పుడు ప్రజలకు ఎంతవరకు మేలు జరుగుతాయి, ప్రజలకు ఎంతవరకు అమల్లో ఉంటాయి, ప్రజలకు ఎంతవరకు దీనివల్ల పారదర్శకంగా న్యాయం జరుగుతుందని ఆలోచన చేసి పాలకులు ఇలాంటి చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. అనాలోచిత నిర్ణయాల వల్ల సాధారణ ప్రజలకు నేటికీ ధరణి సమస్యల వల్ల బాధపడుతున్న బాధితులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ధరణి ప్రవేశపెట్టినప్పుడు ధరణిలో ప్రజలకు సౌకర్యం అయ్యే దస్తావేజులు మోడల్స్ లేకపోవడం వల్ల నేటికీ కూడా వీలునామా దస్తావేజులు కానీ అలాగే ఈ జిపిఏ దస్తావేజులు గాని అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కం జిపిఏ దస్తావేజులు గాని ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు ఉపయోగపడే ఎన్నో రకాలైన దస్తావేజులు పారదర్శకంగా అమలు కావడం లేదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రెవెన్యూ చట్టం ధరణి వల్ల ప్రజలకు ఎలాంటి లాభం జరగలేదని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే కొత్త రెవెన్యూ చట్టాన్ని ప్రజలకు న్యాయం జరిగేలా ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు , అన్ని రకాల దస్తావేజులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. అప్పుడున్న ముఖ్యమంత్రి ధరణి చట్టాన్ని అమలు చేసేటప్పుడు అసెంబ్లీ సాక్షిగా ధరణిలో డాక్యుమెంట్ రైటర్లను భాగస్వాములు చేస్తామని వారికి లైసెన్సులు జారీ చేస్తామని ప్రకటించడం జరిగిందని, అలాగే ధరణి ప్రారంభోత్సవ సభలో కూడా లైసెన్స్ జారీ చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి ప్రకటించడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డాక్యుమెంట్ రైటర్లు సంబరాలు చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. కానీ వారి పూర్తి పదవీకాలంలో డాక్యుమెంటరేటర్లకు ఎలాంటి న్యాయం జరగలేదని, ఇప్పుడు ప్రభుత్వం మారింది పాలకులు మారారు మా సమస్యలు మా బాధలు మా విన్నపాలు ప్రభుత్వాలకు విన్నవించుకుంటూ వస్తున్నా పరిష్కారం కాలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రెవిన్యూ చట్టంలో డాక్యుమెంట్ రైటర్లను భాగస్వామ్యం చేయాలని ఆయన కోరారు. డాక్యుమెంట్ రైటర్లకు లైసెన్సులు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ అధ్యక్షులు బండారు కుమారస్వామి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కే కృష్ణ గౌడ్ , జయరాం, అమర్నాథ్ రెడ్డి ,సురేష్,కళ్యాణ్, రంగం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం - డీఈఓ గోవిందరాజులు

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు–2024కు 10 సంవత్సరాల కాలం సర్వీస్ పూర్తి చేసుకుని, అర్హులైన ఉపాధ్యాయులు ఈనెల 15లోగా సంబంధిత వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ యం గోవిందరాజులు తెలిపారు. రెండు కాపీలను సంబంధిత మండల విద్యాశాఖ అధికారి ధ్రువీకరణతో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందించాలన్నారు. ప్రభుత్వ యాజమాన్యాల పరిధి ప్రాథమిక, యూపీఎస్, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కేంద్రీయ, జవహర్ నవోదయ, సైనిక్ స్కూల్, ఆటమిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ, ఏకలవ్య, మోడల్, ఆశ్రమ, సెంట్రల్‌బోర్డు సెకండరీ ఎడ్యుకేషన్‌చే అఫిలియేషన్ పొందిన సంస్థలు, ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ పొందిన పాఠశాలల ఉపాధ్యాయులు అర్హులని పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియ విధివిధానాలు నేషనల్ అవార్డ్స్ టీచర్స్ వెబ్‌సైట్‌లో ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు ఈ నెల 15వ తేదీల్లోగా Online http://nationalaward-stoteachers.education.gov.in వ్యక్తిగతంగా అప్లోడ్ చేసుకోవాలని డిఇఓ ఒక ప్రకటనలో తెలిపారు.

# మాస్టర్ మైండ్ స్కూల్‌కు అసలు ప్రిన్సిపాల్ ఉన్నారా..?

### - బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** బహుజన విద్యార్థి సమాఖ్య (బిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో బిజీనాపల్లి మండల విద్యా శాఖాధికారి కి బుధవారంవినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ మాస్టర్ మైండ్ స్కూల్ లో ప్రభుత్వ పరమైన ఎలాంటి నిబంధనలు అమలు కావడం లేదని విమర్శించారు. మాస్టర్ మైండ్ స్కూల్ కు అసలు ప్రిన్సిపాల్ అనే వ్యక్తే లేడని అన్నారు. ఇంచార్జ్ అనే పేరుతో ఎలాంటి అర్హత లేని సుబ్బారెడ్డి అనే వ్యక్తి చేతిలో విద్యార్థుల భవిష్యత్తు పెట్టడం అనేది దారుణమైన విషయం అనీ తెలిపారు. సుబ్బారెడ్డి విద్యా అర్హతలు ఏంటో విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. %రాజు% అనే వ్యక్తి అసలు %రాజు% ఆ, డ్రైవర్ ఆ అనీ ప్రశ్నించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు డ్రైవర్ గా – స్కూల్ వేళల్లో %రాజు% గా పని చేయడం ఏంటని నిలదీశారు. విద్యా బోధన చేసే ఫ్యాకల్టీ కి కూడా అసలు ఎలాంటి అర్హతలు లేవనీ పేర్కొన్నారు. అధిక ఫీజులపై కూడా దృష్టి సారించాలని కోరారు. ఇ విషయాల అన్నింటినీ పై మండల విద్యా శాఖాధికారి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. స్కూల్ బిల్డింగ్ గా కూడా సరిగ్గా లేని మాస్టర్ మైండ్ స్కూల్ ను సీజ్ చేసే దాకా బిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం వినతి పత్రాలు మాత్రమే ఇస్తున్నామని, త్వరలో స్కూల్ సీజ్ చేసే దాకా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు పరుశరామ్, బిజీనాపల్లి మండల అధ్యక్షులు రాంచందర్, బిఎస్ఎఫ్ నాయకులు శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవో 60ని పకడ్బందీగా అమలు చేయాలి

### - తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** దగుల్బాజీ ఏజెన్సీ కాంట్రాక్టర్లు జీవో నెంబర్ 60ని తుంగలో తొక్కి ఆసుపత్రి కార్మికుల శ్రమ వేతనాలను దోపిడి చేస్తున్నారని, వో నెంబర్ 60ని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా, ఏరియా, సి హెచ్ సి ఆస్పత్రులలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం హైదరాబాదు కోఠీలోని డిఎంఈ, టీవీవిపి కార్యాలయాలను వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వనపర్తి మెడికల్ కళాశాల, ఆత్మకూర్, వీపనగండ్ల, ఖిల్లా ఘనపూర్ , రేవల్లి సి హెచ్ సి ల శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ వందలాది మంది కార్మికులు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ఆస్పత్రి కార్మికుల వేతనాల చెల్లింపులలో పారదర్శకత లోపించిందని ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఆసుపత్రులలో తీవ్రమైన వ్యత్యాసాలతో అస్తవ్యస్తంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. ప్రాణాలను తెగించి ప్రజలకు సేవలందిస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని పండగ ,జాతీయ, ఆర్జిత సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జనరల్ ఆస్పత్రి, మెడికల్ కళాశాల, వీపనగండ్ల, ఆత్మకూర్, ఖిల్లా ఘనపూర్, రేవల్లి సి హెచ్ సి ల కార్మికులు కార్మికులు గంధం శ్రీను, నరసింహ, రాజేష్,కుమార్,వరుణ్, మోహన్ బాబు,సత్తార్, మునేందర్, దయాకర్, కళావతమ్మ,కవిత రాణి, లక్ష్మమ్మ, పార్వతమ్మ,మన్నెమ్మ,సుజాత, పార్వతి,అలివేల, సంతోషమ్మ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం : ఎమ్మెల్యే



**వనపర్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 2వ వార్డుకు చెందిన అశోక్ బుధవారం మృతి చెందాడు. వార్డుకు చెందిన రంజిత్ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతుని కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్, కౌన్సిలర్స్ లక్ష్మీ రవి యాదవ్, నందిమల్ల భువనేశ్వరి శ్యామ్ ,నక్క రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, రాజు, బాలు, రాజేష్ శెట్టిలు అశోక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ప్రీ స్కూల్ కరికులం జాతీయ విద్యా విధానం పై అవగాహనపై అంగన్వాడీ టీచర్లకు శిక్షణ



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** ప్రీస్కూల్ కరికులం జాతీయ విద్యా విధానం పూల ప్రాథమిక విద్యపై అంగన్వాడి టీచర్లకు అమ్రాబాద్ మండలంలో కుమ్మరోనిపల్లి రైతు వేదికలో అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక శిక్షణ కార్యక్రమం నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం పూర్వ ప్రాథమిక విద్యను మరింతబలోపేతం చేయటానికి ఈ విధానం ప్రవేశపెట్టడం జరిగింది. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు నర్సరీ ఎల్కేజీ యూకేజీవిధానం ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యను అందించాలని మూడు రోజుల శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. సిడిపిఓ దమయంతి ఏ సి డి పిఓ కమల సూపర్వైజర్స్ మాస్టర్ ట్రైనర్స్ సునీత ప్రదీప్ స్వర్ణలత సూపర్వైజర్ సువర్ణ పద్మావతి అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

## సైబర్ నేలల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి గిరి కుమార్ కల్కోట



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాలకు యువత బానిస కాకూడదని నాగర్ కర్నూల్ జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి గిరి కుమార్ కల్కోట సూచించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవ రెడ్డి, బ్లూ కోర్టు సిబ్బంది తో కలిసి సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు సలహాలు చేశారు, అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బుధవారం పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీ మరియు ఎస్వీఎస్ హాస్పిటల్ యాజమాన్యం సంయుక్తంగా ఉచిత హెల్త్ క్యాంపు మరియు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి హాజరై, రక్తదానం మహాదానం అని అన్నారు. డాక్టరలు అన్ని పరీక్షలు నిర్వహించి తగు మందులు సూచించారని, అధ్యాపకులు 100 మంది, అధ్యాపకేతరులు60మంది, విద్యార్థులు500 మంది ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారని, 50 యూనిట్ల రక్తాన్ని సేకరించామని, ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని, ఈ సందర్బంగా ఎస్ వి స్ హాస్పిటల్ చైర్మన్ రామిరెడ్డికి, ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమం లో ప్రొ జయపాల్ రెడ్డి, డా నూర్ జహాన్, వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య, ఎస్వి స్ హాస్పిటల్ మేనేజర్ బసవరాజు, డా సాయి, డా యచేంద్ర, డా దివ్య డా నిఖిల్ డా శరత్ రెడ్డి ఈసీజీ రాధిక అధ్యాపకులు డా అర్జున్ కుమార్, డా రవికుమార్, డా భూమయ్య, సుదర్శన్ రెడ్డి, గాలేన్న, డా పర్వతాలు, రవీందర్ రెడ్డి, గురుస్వామి, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్న చదువు చెప్పే పంతులు లేరు

**- ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు వెంటనే పంపిణీ చేయాలి**

**- మౌలిక సమస్యలను సత్కారమే పరిష్కరించాలి - గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ధర్మానాయక్**



**లింగాల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని క్యాంపు రాయవరంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఉన్న పాఠాలు బోధించే బడి పంతులు లేకపోవడం దుర్మార్గమని వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్, జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో క్యాంపు రాయవరం గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను విద్యార్థులచే తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 మంది విద్యార్థులు ఉంటే బోధించే పంతులు ముగ్గురు ఉండడం వల్ల విద్యార్థులకు ఎట్లా న్యాయం జరుగుతుందని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. ఒక క్లాసుకు ఆరు సబ్జెక్టులు ఉంటే ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు మూడు ముగ్గురు ఉపాధ్యాయులు ఎలా న్యాయం చేయగలుగుతారని వారు అన్నారు ఇప్పటికైనా గిరిజన అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి అక్కడ ఖాళీ ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.స్కూల్లో తెరిచి 20 రోజులు కావస్తున్న ఇప్పటివరకు స్కూల్ డ్రెస్సులు నోటు పుస్తకాలు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా నోట్ పుస్తకాలు వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను వారు కోరారు. గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు ఫ్యాన్లు లేవని ఉన్న రూములకు కిటికీలు లేవని వర్షాకాలంలో రూములోకి కిటికీల నుంచి వర్షం వస్తుందని, చలికాలంలో విద్యార్థులు చలితో వణికి పోవాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రతి రూములో ఫ్యాన్లు కిటికీలు బిగించాలని కోరారు. వారం రోజులలో విద్యార్థుల సమస్యలు సత్వరమే పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులచే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

## ఈనెల 4వ తేదీ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యాసంస్థల బంద్

### - ఎన్ఎస్‌యుఐ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు లడ్డు యాదవ్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పై భారతదేశ వ్యాప్తంగా విద్యార్థి, యువజన తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వెంకట్ బల్మూరి అన్న ఆదేశాల మేరకు ఈ నెల 4వ తేదీ భారత్ బంద్ కి అన్ని పక్షాలు కలిసి పిలుపునిచ్చాయని అచ్చంపేట నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రాల్లో భారత్ బంద్ నిర్వహించి విజయవంతం చేయగలరని నియోజకవర్గంలోని అన్ని మండలాల మండల అధ్యక్షులకు బుధవారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో మండల కేంద్రాల్లో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు యాజమాన్యం ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని అనుకోరారు. విద్యా సంస్థలు అన్ని కేజీ టు పీజీ వరకు సహకరించాలని కోరారు. నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది తరుపున నిలబడి పోరాటం చేద్దాం. అని పిలుపునిచ్చారు. ఈ బంద్ లో విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## అచ్చంపేటలో రోడ్డు ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులు





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మున్సిపల్ పరిధిలోని 9 మరియు 10 వార్డులైన మధుర నగర్ కాలనీ మరియు జేకేఆర్‌వైన్స్ వెనుకవైపులో రోడ్డుపైకి ఆక్రమించి కట్టుకున్న అక్రమ నిర్మాణాలను బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ తన సిబ్బందితో జెసిబి ద్వారా తొలగించారు. ఇదే విషయమై మున్సిపల్ కమిషనర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా మధురనగర్ కాలనీలో రోడ్డుపై ఆక్రమించుకున్న అక్రమ నిర్మాణం వల్ల ద్విచక్ర వాహనదారులు తరచుగా కింద పడటం జరుగుతుందని, గతంలో కూడా అట్టి అక్రమ నిర్మాణాన్ని రెండుసార్లు తొలగించినా మరల నిర్మించడం జరిగినందున తరచుగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో పై అక్రమణలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఇట్టి అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బంది టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మనోజ, హెల్త్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, వార్డు ఆఫీసర్లు దీపక్, నిరంజన్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ, జడ్పిటిసి ఎంపీటీసీలకు సన్మాన కార్యక్రమం

### - ప్రజాసేవ వర్ణించలేని ఓ మధురానుభూతి : ఎంపీపీ కమల వాల్యా నాయక్

### - పదవి కట్టబెట్టిన ప్రజలకు రుణపడి ఉంటాం : జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్ నాయక్





**బాలానగర్ మేజర్ న్యూస్ :** ప్రజల నేతగా ఎన్నుకోబడిన ప్రతినిధులుగా ప్రజలకు సేవ చేయడం ఒక భాగ్యంగా పరిగణిస్తున్నామని, ప్రజాసేవ వర్ణించలేని ఓ మధురానుభూతి అని పదవి కట్టబెట్టిన ప్రజలకు రుణపడి ఉంటామని బాలానగర్ ఎంపీపీ కమల వాల్యా నాయక్, జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్ నాయక్, పలువురు ఎంపీటీసీలు తదితరులు అభిప్రాయపడ్డారు. బుధవారం ఈ మేరకు తమ పదవీకాలం ముగియనుండడంతో అధికారులు మండల ఎంపీడీవో సమావేశం మందిరంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసిలు మాట్లాడుతూ.. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ప్రజాసేవలో మమేకమై అప్పుడే ఐదేళ్లు గడిచాయని నమ్మలేకపోతున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు వింటూ తమ పరిధి మేరకు సేవలు చేయడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ప్రజాసేవ అంటే ఒక బాధ్యత అని, అలాంటి బాధ్యతయుత పదవిలో కొనసాగడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అధికారుల సహాయ సహకారాలతో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని ! తెలిపారు. తమ పదవీకాలంలో పరిపాలనకు సహకరించిన ప్రజలకు అధికారులకు ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీపీలను శాలువాలు, పూలమాలలతో అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించి వారి సేవలను స్మరించుకున్నారు.

## నీట్ ర్యాంకర్‌కు సన్మానం



**ధన్వాడ మేజర్ న్యూస్:** స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకొన- 2021 -22 బ్యాచ్‌కు చెందిన వి రోహిత్ ఐఐటీ రాజేంద్రనగర్ గిరిజన జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి నీట్ లో 720 మార్కులకు గాను 516 మార్కులు సాధించి నీటిలో 2375 ర్యాంకును సాధించినందుకు గాను గురుకులంలో విద్యార్థికి సన్మానం చేయడం జరిగింది. ప్రిన్సిపల్ రాజారామ్ వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు హౌస్ మాస్టర్ కృష్ణయ్య పిడి .రామ్మోహన్ గౌడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ విజయేంద్ర బోయి



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** మండల కేంద్రములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులను కలిసి డాక్టర్ లు సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. మెడికల్ ఆఫీసర్ నరేష్ చంద్రకు సీజనల్ వ్యాదులు డయేరియా సంబంధించిన వ్యాదుల నివారణ చర్యలను అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజల ఆరోగ్యం రోగులకు సరైన సమయంలో చికిత్స అందించాలని తెలిపారు. వైద్య సిబ్బంది రోగులు ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొంకల గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనుల కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం పెద్దలు వడ్డెర సోదరులు ఎమ్మెల్యే పూలమాలతో సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వడ్డెర కమిటీ హాల్ భవన్ శంకుస్థాపన మహోత్సవానికి ఎమ్మెల్యే విజయుడు మాజి జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు చేతులమీదుగా భూమి పూజా బీసీ కమిటీ హాల్ ముదిరాజ్ భవనము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్ర గౌడ్ .వడ్డేపల్లి ఎంపీపీ రజితమ్మ .మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ .మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు గోపాల్ .పుల్లూరు నాగేశ్వర్ రెడ్డి .ముదిరాజ్ వడ్డెర సంఘం బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బడి పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో కొంకల గ్రామంలో బుధవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు బడి పిల్లలు పని పిల్లలుగా కావద్దని పోస్టర్ని విడుదల చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల ఉజ్వాల భవిష్యత్ కు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదివించాలన్నారు. చదువుతో పిల్లల భవిష్యత్తు మారుతుంది. పిల్లలకి పని వద్దు బడి ముద్దు అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి ఎంపీపీ రజితమ్మ .వడ్డేపల్లి మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు .మాజీ ఎంపీపీ కొంకన చంద్ర గౌడ్. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధుల సేవలు మరువలేనివి

### జర్నలిస్ట్ యూనియన్ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** గత ఐదేళ్లుగా బాలానగర్ మండలంలోని ఎంపీపీ, జడ్పిటీసీ, ఆయా గ్రామాల ఎంపీటీసీలు ప్రజలకు ఎన్నో సేవలు చేశారని, వారి సేవలు మరువలేనివని జర్నలిస్టు యూనియన్ ఆఫ్ స్టేట్ తెలంగాణ బాలానగర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు బాలానగర్ మండలంలోని ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు పదవీకాలం ముగియనుండడంతో సన్మాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. మీడియా ప్రజలకు ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులుగా చేసే కార్యక్రమాలు పత్రికల ద్వారా ప్రజలకు చేరవేయబడతాయని తెలిపారు. ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడిన ప్రతి ఒక్క ఎంపిటిసి సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రజల ప్రతినిధిగా ఎన్నుకోబడ్డ నాయకులు ప్రజల చేత ప్రశంసించబడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు లక్ష్మణ్ నాయక్ ను ఎంపీటీసీలు, అధికారులు తదితరులు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు శేఖర్ రెడ్డి, శ్రీశైలం, నవీన్ కుమార్, బస్వారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### - రెండు వారాల్లో జాబ్ క్యాలెండర్ - టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో నిరుద్యోగుల సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రభుత్వ శాఖల్లో నియామకాలు చేయలేదన్నారు. అప్పటి బీఆర్ఎస్, ఇప్పుడు బీజేపీ లీకేజీల ప్రభుత్వాలని ఎద్దేవాచేశారు. నిరుద్యోగులను మోసం చేసినందుకే బీఆర్ఎస్ గత ఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో 28,942 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. గ్రూప్- 4 ఫలితాలను విడుదల చేసినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల యూపీఎస్సీ బోర్డుల పనితీరును పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రెండు వారాల్లో జాబ్ క్యాలెండర్ విడుదలవుతుందని, నిరుద్యోగలకు న్యాయం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మన జిల్లా బిడ్డ అని, ఇక్కడి ప్రాంతాన్ని ఎడ్యుకేషన్. ఎంప్లాయిమెంట్ హబ్ గా మార్చడానికి కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు అనేజ్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ బాలస్వామి

# సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలి

### - స.హ.చ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఆర్టీఐ పిసి జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని , మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదు, సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తుదారులు వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30 రోజులు ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచిన ఎలాంటి సమాచారం ఇవ్వక పోతే, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ వేసిన కూడా సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు, ప్రభుత్వం వెంటనే కమిషనర్లను నియమించాలని , సమాచార హక్కు చట్టం వచ్చి రెండు దశాబ్దాలు కావస్తున్నా ఇంకా చట్టం నిబంధనలపై అధికారులకు కనీస అవగాహన ఉండటం లేదు. సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీ కుర్మయ్య, గణేష్, రాము పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో విత్తనబంతుల వితరణ




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బుధవారం స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ రామకృష్ణ సేవాసమితి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ విభాగ్ కన్వీనర్ మనీ వర్మ, మరియు యాదగిరి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనీ వర్మ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ప్రకృతి గురించి ఆలోచించాలని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ కొరకు అనేక రకాల పద్ధతుల ద్వారా ఎస్ఎఫ్‌డి దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. జల్ జంగల్, జమీన్, జాన్వర్, జెన్ అనే (5జె) ద్వారా విద్యార్థులలో పర్యావరణం పట్ల శ్రద్ధను జాగృతం చేస్తుందన్నారు. అందుకొరకు సమాజంలోని అనేక రకాల సేవ సంస్థలతో కలుపుకొని సమాజంలో పనిచేస్తుందని తెలియడం జరిగింది. అందులో భాగంగానే రామకృష్ణ సేవా సమితితో కలిసి 3 వేలకు పైగా నూతన బంతులను విద్యార్థులకు వితరణ చేయించడం జరిగింది. ప్రతి విద్యార్థి విత్తన బంతులను వారికి అనుకూలమైన ప్రదేశంలో వాటిని నాటి వాటి సంరక్షణ చేయాలని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. సహజమైన పద్ధతుల ద్వారా మొక్కలు మొలిస్తే అవి బలంగా ఉంటాయని భావించి విత్తనబంతులను తయారు చేశారు. నాటిన మొక్క కన్నా తన బంతుల ద్వారా విప్పబడిన మొక్కే బలంగా పెరుగుతుందని ఇది సహజమైన ప్రక్రియ అని గ్రహించిన సేవా సంస్థలు ప్రజలందరికీ ఈ విధంగా చేసుకునే పద్ధతిపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ పద్ధతిని ప్రతి విద్యార్థులు, సమాజంలోని యువత, ఇతర సేవా సంస్థలు, సంఘ సంస్థలు ఈ విత్తన బంతుల తయారు పద్ధతి మనం స్వయంగా మన ఇంటి వద్దనే తయారు చేసి మన చుట్టుపక్కల ఉన్న యువత ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం మన ఇంటి వద్దనే నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రకృతి పరిరక్షణంగా భావించి ఈ మహోద్యమంలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వామి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఐదేళ్ల పదవి కాలంలో ప్రజాసేవకు అధిక ప్రాధాన్యత ఇచ్చా

# పదవి ఉన్నా లేకున్నా సమాజ సేవే నా మొదటి లక్ష్యం : ఎంపీటీసీ వెంకట్రాం నాయక్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** తన ఐదేళ్ల పదవీకాలంలో ప్రజలకు సేవ చేసేందుకే అధిక ప్రాధన్యత ఇచ్చానని పదవిలో ఉన్నా లేకున్నా తను సమాజ సేవకు అంకితం అవుతానని తిరుమలగిరి ఎంపీటీసీ వెంకట్రాం నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన నామ్యా తాండ, పెద్దబాయి తండా పంచాయతీల ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడారు. తన పదవీకాలం గురువారం తో ముగియనుండడంతో ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. అనంతరం పలువురు గ్రామస్తులు ఎంపీటీసీ వెంకట్రామ్ నాయక్ కు ఘనంగా శాలువాలు, పూలమాలతో సన్మానించారు. తన పదవీకాలంలో సహకరించిన ప్రజలకు, అధికారులకు, అనధికారులకు పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలి

### - ఐయఫ్‌టియు జిల్లా కోశాధికారి కే.రాములు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలని ఐఎఫ్ టియు జిల్లా కోశాధికారి కె రాములు డిమాండ్ చేశారు. బుధవారం మక్తల్ లో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఐ యఫ్ టి యు కమిటీ ఆధ్వర్యంలో మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో గేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డోగి అశోక్ అధ్యక్షత వహించగా ఐఎఫ్ టియు జిల్లా కోశాధికారి కె.రామలు ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్బులు చెప్పులు నూనెలు బట్టలు ఇవ్వాలని వారాంతపు సెలవులు అమలు చేయాలని మక్తల్ పట్టణంలో జనాభా పెరిగింది మురికి పెరిగింది చెత్త పెరిగింది. తొలగించే కార్మికుల సంఖ్య మాత్రం పెరగడం లేదు. ఏనభై మంది కార్మికుల అవసరం ఉండగా నలభై మంది కార్మికులతో ప్రస్తుతం పని చేస్తున్నారు. రెండు సంవత్సరాలు గడిచిన కార్మికులకు సంబంధించిన సబ్బులు, నూనెలు, బట్టలు, చెప్పులు ఇవ్వకుండా కాలం వెల్లదీస్తున్నారన్నారు. సేఫ్టీ కిట్స్ కూడా ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ వార్షిక బడ్జెట్లో మునిసిపల్ కార్మికులకు కేటాయించినటువంటి నిధులు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. వెంటనే కార్మికులకు రావాల్సినటువంటి నూనెలు సబ్బులు బట్టలు చెప్పులు సేఫ్టీ కిట్స్ ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఈశ్వరయ్య, గంగన్న, ఆశన్న,రవి,బండారి బాలు,జి కృష్ణయ్య, మహేశ్వరమ్మ, శంకరమ్మ, సుజాత, ఆకాశ్, హన్మంతు, రామలింగం, వెంకటేష్,డి నర్సింలు, బండారి మల్లేష్, మారుతి, మారెప్ప జగ్గలి బాబు, జగ్గలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
4 జూలై 2024

## మొక్కలు నాటిన ఎంపీడీవో వెంకటయ్య



**ఐజ.మేజర్.న్యూస్:** మండల పరిధిలోని సంకాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగంగా ఎంపీడీవో వెంకటయ్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పర్యావరణం ఆహ్లాదకరంగా ఉండి మంచి గాలి ఆరోగ్యాన్నిస్తుందని అలాగే రైతులకు వర్షాలు వచ్చి మంచి పంటలు పండి మేలు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు అశోక్, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## వంగపల్లి దీక్షలు విజయవంతం చేద్దాం : ఎమ్మార్పీఎస్



**ఐజమేజర్ న్యూస్ :** వర్గీకరణ సాధనకై వంగపల్లి దీక్షను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు మంగళవారం అయిజ మున్సిపాలిటీలో డా, బి.అర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీల వర్గీకరణ అంశాన్ని పరిష్కరించకుండా జాప్యం చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్ర వైఖరికి నిరసనగా ఏం.అర్.పి.ఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 07న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ చేపట్టబోయే వంగపల్లి దీక్షకు సంబంధించిన కరపత్రాలను ముఖ్య అతిథిగా జిల్లా గౌరవ అధ్యక్షులు హస్సన్ మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి కర పత్రం విడుదలచేశారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు -షి టీమ్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం రోజు నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటకొండ గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షి టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు షీటీం విధుల పైన సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించడం జరిగింది. జిల్లాలో మైనర్ అమ్మాయిలకు పెళ్లిళు చేయాలని చూసిన ఎక్కడైనా జరిగినచో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కాల్ చేయాలని 100 కి కాల్ చేయాలని సూచించారు. విద్యార్థినిలు, అమ్మాయిల జోలికి వెళ్లి పొరపాటున చిన్న కేసైనా కూడా ప్రభుత్వ ఉద్యోగాలు రావని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా, భరోసా సెంటర్ టీం సభ్యులు దేవి, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్-ఎన్.ఎస్.యు.ఐ అసెంబ్లీ అధ్యక్షులు పందెం వెంకటేశ్వర్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు ఈ నెల 4వ తేదీన భారత్ బంద్ కి %చీూఖ×% విద్యార్థి సంఘం పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రాల్లో భారత్ బంద్ నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు.నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు ఈ బంద్ కు సహకరించాలని కోరారు.నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థుల కోసం నిలబడి పోరాటం చేద్దామని కోరారు.ఈ బంద్ లో విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : యస్ఐ వై.భాగ్యలక్ష్మిరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో దొంగతనాల నివారణ ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు వివిధ రకాల షాపుల యజమానులు కాలనీలలో, గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను నివారించడానికి అవకాశం ఉంటుందని ఎవరైనా దొంగతనాలు చేయడానికి భయపడతారని ఆకతాయిల నుండి అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుందని యస్.ఐ భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. మక్తల్‌లో కొన్నిసీసీకెమెరాలుపని చేయకపోవడంతో సీసీ కెమెరాలు మరమ్మత్తులు సర్వీసింగ్ నిర్వహించడం జరిగిందని కొన్ని నూతన సీసీ కెమెరాలతో పాటు ప్రస్తుతం మక్తల్ టౌన్ లో మొత్తం నలబై ఆరు సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని ప్రజలు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని యస్.ఐ కోరారు

## పేరూర్ ఎత్తిపోతలను పూర్తి చేసి 3500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం

### - సీఎంకు రైతుల సమస్యలు వివరించి రూ.51 కోట్లను మంజూరు చేయించా

### - కేసీఆర్ ప్రభుత్వంలో శంకుస్థాపనకే పరిమితమైన పేరూర్ లిఫ్ట్ పనులు



**మదనాపురం, మేజర్‌న్యూస్:** పేరూర్ ఎత్తిపోతల పథకాన్ని ఏడాది వ్యవధిలోనే పూర్తి చేసి తిరుమలాపూర్, వెంకటగిరి, వెంకంపల్లి, పేరూర్ , రేకులపల్లి గ్రామాల్లోని 3500 ఎకరాల బీడు భూములకు సాగునీరు అందిస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల ప్రజాప్రతినిధులతో కలిసి పేరూర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగునీటి కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రూ. 51 కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమీపంలో కోయిల్ సాగర్ ప్రాజెక్టు ఉన్నప్పటికీ పొలాలు ఎత్తైనా ప్రాంతంలో ఉండడంతో పేరూర్ చుట్టు పక్కల గ్రామాల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొత్తగా నిర్మించే కర్వెన ప్రాజెక్టు నుంచి కూడా ఈ ప్రాంత రైతాంగం సాగునీటికి నోచుకోలేక పోయిందని ప్రత్యేక దృష్టి సారించి పేరూర్ లిఫ్ట్ పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో శంకుస్థాపనలకు మాత్రమే పేరూర్ లిఫ్ట్ పరిమితమైందని ఆయన విమర్శించారు. పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఏజెన్సీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అరవింద్ రెడ్డి,శ్రీకురుమూర్తి రాయ ఎత్తిపోతల చైర్మన్ రాజవర్ధన్‌రెడ్డి, దుప్పల్లి ఎంపీటీసీ లక్ష్మి నారాయణ, కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కిషన్ రావు, లక్ష్మయ్య, శేఖర్, గొల్ల రాజు, అరుణ్, సత్యనారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగన్న, దుప్పల్లి , కొత్తపల్లి, పేరూర్, అమ్మపురం , కురుమూర్తి,తిరుమలాపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పెంట్లవెల్లి మండలంలో ఎంపీపీ ,జెడ్పిటిసి, ఎంపిటిసిల వీడ్కోలు, సన్మాన సభ




**పెంట్లవెల్లి మేజర్‌న్యూస్ :** మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల ఎంపీపీ, జడ్పిటిసి ఎంపిటిసిల పదవి విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సన్మాన సభకు మండల ఎంపిపి ఉమామహేశ్వరి, రాజేష్, జడ్పిటిసి చిట్టెమ్మ సురేందర్ గౌడ్, జిల్లా కోఆప్షన్ నెంబర్ మతిన్ అమ్మద్ , సింగిల్ విండో చైర్మన్ విజయరామరావు, మండల కోఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు , అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన ఎంపీపీ, జడ్పిటిసి ,ఎంపీటీసీలు మాట్లాడుతూ, గడిచిన ఐదు సంవత్సరాల సమయంలో వాళ్ళు మండల ప్రజలకు అందించిన సేవలు గురించి వారి ప్రసంగం ద్వారా వినిపించారు. అదేవిధంగా మండల ఎంపీడీవో ప్రసన్న కుమారి , ఎం పి ఓ భరత్ లు మాట్లాడుతూ, పదవి విరమణ పొందిన వాళ్లు మా మండల పరిషత్ అధికారులకు నిరంతరం సహకరిస్తూ వచ్చారని, ఏ రోజు వాళ్లకు మాకు ఎలాంటి విభేదాలు రాలేదని, అందరం కుటుంబ సభ్యుల ఉన్నామని, పెంట్లవెల్లి మండలం అంటే ప్రశాంతతగా ఉండే మండలమని, పదవీ విరమణ పొందిన వ్యక్తులు ముందు ,ముందు ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని వాళ్లు అన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం చక్కటి భోజన వసతి ని ఏర్పాటు చేసి అందరూ కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో, ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, జడ్పిటిసి చిట్టెమ్మ సురేందర్ గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మతిన్ అహ్మద్, సింగిల్ విండో చైర్మన్ విజయ రామారావు, ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఎం పి ఓ భరత్, ఏపీవో మోహన్ కృష్ణ, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, మండల కో ఆప్షన్ సభ్యులు, మండల పరిషత్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కాకతీయ ప్రైవేటు పాఠశాలలో నోటుబుక్కులు పట్టుకున్న ఏబీవీపి విద్యార్థులు

### - గదిని సీజ్ చేసిన మండల విద్యాశాఖ అధికారి






**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలోకాకతీయ ప్రైవేట్ పాఠశాలలో అక్రమంగా నోటుబుక్కులు స్కూలు యూనిఫామ్స్ నిల్వ ఉంచాలన్న సమాచారంతో ఏబీవీపీ విద్యార్థులు పాఠశాల తనిఖీ చేయగా ఒక రూమ్ లో గదిలో నిబంధనలకు విరుద్ధంగా నోట్ బుక్స్ ఉన్నాయని గుర్తించి మండల విద్యాశాఖ అధికారికి సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకొని కాకతీయ పాఠశాలలో ఒక గదిలో నిల్వ ఉంచిన పరిశీలించి నిబంధనల విరుద్ధంగా బుక్స్ ఉన్న గదిని సీజ్ చేయడం జరిగింది జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా నోట్ బుక్స్ యూనిఫార్మ్ ఇతర ఇతర సామాగ్రి విద్యార్థులకు అమ్మినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏబీవీపీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## రైతుబంధు అమలుపై రైతులకు అవగాహన సదస్సు : జిల్లా సహకార సంఘం అధికారి పద్మజ



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక సహకార సంఘం. కో-ఆపరేటివ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుబంధు అమలుపై సలహాలు సూచనలు కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా సహకార సంఘం అధికారి పద్మజ. పాల్గొన్నారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి . జిల్లా అధికారి పద్మజ పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ. గత ప్రభుత్వాలు రైతుబంధు సంక్షేమ పథకాలు పెట్టి రైతులకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని ఈ సంవత్సరం కూడా అదే విధంగా రైతులకు రైతుబంధు అనే పథకాన్ని వాటి అమలు సూచనల మేరకు ఏ విధంగా ఉంటాయని అవగాహన సదస్సును ఈరోజు రైతులకు వివరించడం జరుగుతుందని కావున రైతులు తమ యొక్క అభిప్రాయాలను తెలియజేయాలని వారు తెలిపారు.. అనంతరం వివిధ గ్రామాల రైతులు రైతు సంఘం అధ్యక్షులు కొండారెడ్డి తదితరులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ప్రజల కోసం మేలు చేశాయని కానీ ఈసారి రైతుబంధు అమలుపైన దాదాపుగా 5 ఎకరాల నుండి ఉన్నవారికి రైతుబంధు వేస్తే బాగుంటుందని కొందరు రైతులు తెలియజేశారు. మరికొందరు రైతులు గతంలో ఉన్నటువంటి విధంగా ఉంటే బాగుందని కొందరున్నారు... కానీ ఈసారి ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకొని దాదాపుగా 5 .6 ఎకరాల వరకు ఉన్నటువంటి రైతులకు రైతుబంధు అమలు చేస్తే బాగుంటుందని కొందరు అభిప్రాయం తెలిపారు ఈ కార్యక్రమంలో. దివాకర సంఘం డైరెక్టర్లు రైతులు సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాసులు.తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల తర్వాత గురువునే దైవంగా కొలిచే సంస్కృతి మనది..

### - రాజాపూర్ జిహెచ్ఎం ఆనంద్ కుమార్ సేవలు భేష్ - డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** సమాజంలో ఉపాధ్యాయులకు విశేష స్థానం ఉంటుంది. తల్లిదండ్రుల తర్వాత గురువునే దైవంగా కొలిచే సంస్కృతి మనదని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలో రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఆరు సంవత్సరాలుగా విద్యాబోధన చేసి పదవీ విరమణ పొందిన జీహెచ్ఎం ఆనంద్ కుమార్ పదవీ విరమణ సన్మాన అభినందన సభ జెకె ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సన్మాన అభినందన సభకు హాజరైన ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రుల తర్వాత గురువునే దైవంగా కొలిచే సంస్కృతి మనదని అందుకే గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వర.. గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః అని అంటామన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తారని, గురువులు ఆ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి.. వారిని సన్మార్గంలో నడిపించి.. వారి పురోగతికి బాటలు వేస్తుంటారన్నారు. రాజాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గత ఆరు సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది పదవీ విరమణ పొందుతున్న జీహెచ్ఎం ఆనంద్ కుమార్ చేసిన సేవలు మరువలేనివని పట్ల ప్రభాకర్ రెడ్డితో పాటు పలువురు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు ప్రశంసిస్తున్నారు. అంతకుముందు జిహెచ్ఎం ఆనంద్ కుమార్ ను పలువురు ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## నాచహళ్లి గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో రాఘవ



**వనపర్తి రూరల్ , మేజర్ న్యూస్** : మండల పరిధిలోని నాచహళ్లి గ్రామాన్ని ఎంపీడీవో రాఘవ బుధవారం సందర్శించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వర్షాకాలం వస్తున్నందున ప్రతిరోజు పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించి రోగాల బారిన పడకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ ,పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి ,ఎఫ్ఏ వెంకటస్వామి పాల్గొన్నారు.

## రైతు భరోసా పై చర్చా వేదిక : సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా అమలు కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం 10 గంటలకు మండల పరిధిలోని రంగాపూర్ సింగిల్ విండో కార్యాలయంలో రైతులతో చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు రంగాపూర్ సింగిల్ విండో చైర్మన్ కుడుముల సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని రైతులు ప్రజా ప్రతినిధు లు నాయకులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం : ఎంపీపీ సామ మనోహర



**కల్వకుర్తి మేజర్ న్యూస్** : ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమైందని ఎంపీపీ సామ మనోహర తెలిపారు. బుధవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం, సమావేశ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన సాదాసీదాగా జరిగింది, అదేవిధంగా ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో వీడ్కోల సమావేశం నిర్వహించి వారిని పూలమాల శాలువాలతో అధికారులు ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారుల సహకారంతో గడచిన ఐదు సంవత్సరాలు మండల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రాములు, తహసిల్దార్ ఇబ్రహీం, వైస్ ఎంపీపీ గోవర్ధన్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**మదనాపురం, మేజర్ న్యూస్:** మదనాపురం మండల పరిధిలోని కొన్నూరు జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తు పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువా, పూలమాలతో వీడ్కోలు పలికారు. దేవేంద్రం, యాదయ్య, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, బీబీ లు పదోన్నతిపై బదిలీ కాగా, ఆయా పాఠశాలలకు నూతనంగా బదిలీ, పదోన్నతిపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు రమేష్, అలీమ్, రమేష్, గోపాల్ లకు విద్యార్థులు విద్యాకమిటీ చైర్మన్ అర్చన, ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రమాదేవిలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్, సురేష్, వెంకటేష్ నాయక్, అంగన్వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ కిడ్స్ పంపిణీ



**దేవరకద్ర మేజర్ న్యూస్** : దేవరకద్ర మండలంలోని బుధవారం నాడు. స్థానిక ప్రాథమిక పాఠశాల హరిజన్ చేరి మరియు. బల్స్ పల్లి. ఇలా తదితర గ్రామాలలో. . గూంజ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో 50 స్కూల్ బ్యాగ్ కిట్లను .విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరగంటి హరికృష్ణ కోరగంటి నాగరాజు కోట వీరప్ప దయ్యపురాజు రంజిత్ కుమార్ కోట బాలరాజు గోపి శంకర్ గోపి రాఘవేంద్ర కోరగంటి శ్రీనివాస్ దేవరకద్ర రఘు. తదితరులు పాల్గొని విద్యార్థులకు పంపించడం జరిగింది.

## సమస్యలతో ప్రారంభమైన మరికల్ మండల సర్వ సభ సమావేశం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర మండల ఎంపీడీవో పావని ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మండల సర్వసభ సమావేశానికి మండల ఎంపీపీ శ్రీకళ రాజవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు నుంచి సమస్యలు తెలుపగా గ్రామాలలో అంగన్వాడి కేంద్రం ప్రతి గ్రామంలో పరిశీలించి పరిశుభ్రంగా ఉండే విధంగా ఉండాలని గ్రామ ఎంపీటీసీ సభ్యులు తెలిపారు. ముఖ్యంగా మిషన్ భగీరథ నీరు వర్షాకాలంలో ఎక్కడ పైప్ లైన్ లీకేజీ లేకుండా నీటి ట్యాంకులు నింపి పంపిణీ చేయాలని, అంతేకాకుండా నీటి ట్యాంకులను శుభ్రంగా ఉండాలని ఆ వీధి అధికారులకు తెలపాలని చెప్పారు. అదేవిధంగా గ్రామాలలో అభయాస్తం గురించి విచారణ జరిపించాలి అని ఎంపిటిసిలు అధికారులను కోరారు. అభయాస్తం గ్రామాల్లో డబ్బులు కట్టించుకొని వారికి ఎలాంటి సదుపాయం కల్పించడం లేదని తెలిపారు. విద్యుత్ మండల ఏఈ రవికాంత్ ఇప్పటినుంచి విద్యుత్ చార్జీలు ఎవరు కూడా ఆన్లైన్లో చెల్లించ రాదు అని సభాముఖంగా అధికారులకు తెలిపారు. ఒకటి రెండు రోజుల గ్రామాలకు కూడా చాటింపు చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం మండల ఎంపీపీ జడ్పిటిసి లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ అధికారులు వివిధ గ్రామాల ఎంపిటిసి, జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మా పదవికి మాత్రమే విరమణ సేవకు కాదు : జడ్పిటిసి ఎంపిటిసిలు



**మాగనూరు మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణంలో బుధవారం నాడు ఎంపీపీ జడ్పిటిసి మరియు ఎంపిటిసిల ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు .గత ఐదు ఏళ్ళుగా పరిపాలించిన విధానాన్ని వారి గౌరవార్థకంగా వాళ్ల పరిధిలోని ఉన్న గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల పైన చర్చ నిర్వహించి వారి వారి అభిప్రాయాలను తెలియజేస్తూ రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు మా వంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. మండలంలో జరిగిన ఎన్నో కార్యక్రమాలలో పాల్గొన్నామని మాకు ప్రభుత్వ అధికారులు మా తోటి ఉన్న సర్పంచులు అందరు కూడా సహకరించి ఈరోజు పదవి విరమణ చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో మళ్లీ ప్రజల మధ్యనే మా సేవను కొనసాగిస్తామని అన్నారు. ఇన్చార్జి ఎన్పీడీవో జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధి గ్రాముల అభివృద్ధి కోసం కలిసికట్ట ఎంపీటీసీలు ఎంత కృషి చేశారు అన్నారు. మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మాజీ సర్పంచ్ రవీందర్, మండల ప్రజా పరిషత్ సిబ్బంది రామకృష్ణారెడ్డి ఎపిఎం వనిత కుమారి పంచాయతీ కార్యదర్శులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇంట్లో దొంగలు పడ్డారని ఫిర్యాదు : ఎస్సై మాధవరెడ్డి

**కల్వకుర్తి మేజర్న్యూస్:** పట్టణంలోనివిద్యానగర్కాలనీకి చెందిన వెంకటేశ్వర రావు తన ఇంట్లో దొంగలు పడ్డారని ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్సై మాధవరెడి తెలిపారు. బుధవారం ఎస్సై తెలిపిన వివరాలు వెంకటేశ్వరరావు గత ఆదివారం మధ్యాహ్నం మహబూబ్ నగర్ తన కూతురు దగ్గరికి వెళ్లి తిరిగి మంగళవారం రాత్రి ఇంటిని వచ్చి చూసుకోగా ఎవరో గుర్తుతెలియని దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించడం జరిగిందని వివరించారు, ఇంట్లో ఉన్న బీరువాలో ఒక లక్ష ఇరవై వేల రూపాయల నగదు, మూడున్నర తులాల బంగారం, ఒక కిలో వెండి వస్తువులు దొంగలించారని ఫిర్యాదు పేర్కొన్నట్లు ఎస్సై వెల్లడించారు, క్లు టీం సాక్ష్యాలను సేకరించినట్లు తెలిపారు, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు, దొంగతనాల నివారణకు గస్తీ పెంచుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆసుపత్రి సందర్శించిన ఎమ్మెల్యే



**జడ్చర్ల మేజర్ న్యూస్** : జడ్చర్ల కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి బుధవారం సందర్శిం చారు. గత 2 రోజులుగా ఆసుపత్రిలో నెలకొన్న విద్యుత్ సమస్యపై మీడియాలో వచ్చిన కథనాల నేపథ్యంలో ఆసుపత్రి ఉన్నత అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సమస్య తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. తొందర్లోనే నూతన సబ్ స్టేషన్లు ఏర్పాటుచేసి వాటి ద్వారా ఆసుపత్రికి కరెంటు సరఫరా చేసి మరల ఆసుపత్రిలో విద్యుత్ సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి రోగులను పరామర్శించారు.

## రైతుల అభిప్రాయాల సూచనల సర్వసభ సమావేశం

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల తీలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గర రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు మరియు వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు రైతుల అభిప్రాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకంపై రైతులు అభిప్రాయాలు సూచనల మేరకు రైతు దేశానికి వెన్నెముక లాంటి వాళ్లు అని పిఏసిఎస్ అధ్యక్షుడు రాజేందర్ గౌడు అన్నారు. అంతేకాకుండా రైతు భరోసా పేరు మీద కౌలు రైతులను దృష్టిలో ఉంచుకొని నియమా నిబంధనల ప్రకారం కౌలు రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఒ కోదండరాం. వ్యవసాయ మండల అధికారి శివకుమార్ మరియు డైరెక్టర్లు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే రోజే కృష్ణవేణి మృతి బాదాకరం -మెడికల్ ఆఫీసర్ నరేష్ చంద్ర

**నవాబ్‌పేట మేజర్న్యూస్:** వైద్యసేవలుఅందిస్తూ గుండెపోటుతో మరణించిన కీర్తిశేషులు కృష్ణవేణి మృతి చెందడం హృదయ విదారక ఘటన అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ చంద్ర అన్నారు .ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందితో కలిసి అందరూ కలిసి సంతాప సభ ఏర్పాటు పుష్పాంజలి ఘటించారు.విధి నిర్వహణలో ఇలా జరగడం జీర్ణించుకోలేకపోతున్నాం అని బాధను వ్యక్తపరిచారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు.ఆసుపత్రిలో రోగులకు అందించిన సేవలు గురించి సిబ్బంది అందరూ ప్రశంసించి కన్నీటి పర్యంతం అయ్యారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## సైబర్ క్రైమ్ పై అవగాహన

**జడ్చర్ల మేజర్ న్యూస్** : ప్రభుత్వ కో ఎద్యుకేషన్ జూనియర్ కళాశాల జడ్చర్లలో సైబర్ క్రైమ్ పై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైమ్ డి ఎస్ పి సుదర్శన్ రెడ్డి ,సీఐ గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వాట్సాప్ లోని డీపీ పిక్చర్ లను డౌన్లోడ్ చేసుకొని మార్ఫింగ్ చేసి సైబర్ నేరగాళ్లు ఇబ్బంది పెట్టే అంశాలతో పాటు ఫైనాన్స్ యాప్ లను డౌన్లోడ్ చేసుకొని అప్పులు తీసుకోవడం, తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ అడిగినప్పుడు వారికి సమాచారం ఇవ్వకూడదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక జడ్చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆది రెడ్డి, ఎస్ ఐ శ్రావణ్, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మోసెస్ ,అధ్యాపకులు రామకృష్ణ గౌడ్, రఘురాం, కరణం రాజు ,సురేందర్ గౌడ్ , కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెస్టేజ్ స్టాక్ పాయింట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**రాజాపూర్, మేజర్న్యూస్:** మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో రాజాపూర్ మండలం ఇదిగానిపల్లి గ్రామానికి చెందిన కర్నెకోట రమేష్ నూతనంగా నెలకొల్పిన వెస్టేజ్ స్టాక్ పాయింట్ ను బుధవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వేస్టేజ్ స్టాక్ పాయింట్ లో ఆర్గానిక్ ఐటమ్స్, హెల్త్ కేర్, బ్యూటీ కేర్, అగ్రికల్చర్, హోమ్ కేర్ తదితర వస్తువులు అందుబాటులో ఉన్నాయని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకునే వారు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి నరహరి, పట్లోళ్ల గోవర్ధన్ రెడ్డి, మైనార్టీ నాయకులు నసీర్ బేగ్, వెంకటేశ్వర్ రెడ్డి, గోనెల రమేష్, శివారెడ్డి, ఇస్తారయ్య, మల్లయ్య, తఖీబాబా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ చేయడానికి అవకాశం ఇచ్చిన మండల ప్రజలకు ధన్యవాదాలు

**నవాబ్ పేట మేజర్ న్యూస్** : నేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ,జడ్పీటీసీ,ఎంపీటీసీ మరియు కో -అప్షన్ సభ్యుల పదవికాలం 5 సంవత్సరాలు పూర్తవ్వడంతో వారిని సన్మానించిన మండల అధికారులు, నాయకులు మరియు అభిమానులు ఈ సందర్బంగా ఎంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి ఎంపీటీసీ లు తులసీ రాం నాయక్ రాంచంద్రయ్య జ్యోతి అంబదాస్ భాగ్యశ్రీ నర్సింహులు గోపాల్ కో ఆప్షన్ తాహేర్ లు మాట్లాడుతూ తమకు సేవచెయ్యడానికి అవకాశం ఇచ్చిన మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.మొదటి సారిగా ఎంఎల్సీగా ఎన్నికైన నవీన్ రెడ్డి సర్వసభ్య సమావేశానికి హాజరైన సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యంపీడీఓ శ్రీనివాస్ మండల అధికారులు ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన నాయకులు

**జడ్చర్ల మేజర్ న్యూస్** : జడ్చర్ల మండలం దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలోని కస్తూర్బా గాంధీ స్కూల్ లో మాజీ సర్పంచ్ రాములు నాయక్ ఆధ్వర్యంలో%ఎ%చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఉదయ్, వార్డ్ మెంబర్ రాము, మూడ డైరెక్టర్ ఇమ్ము,స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మించాలని ఆందోళన చేసిన ప్రజలు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణం మీదుగా తిరుపతి వెళ్లేందుకు జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. ఆ జాతీయ రహదారి మార్గం వద్ద కురుమిద్ద తో పాటు తండాలకు వెళ్లేందుకు బ్రిడ్జి నిర్మించడం లేదు, అయా గ్రామ నాయకులు, ప్రజలు కుర్మిద్ధ రోడ్డు వద్ద ఆందోళన చేపట్టారు, సమాచారం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అక్కడికి చేరుకొని జాతీయ రహదారి అధికారులు, ఇంజనీర్లతో మాట్లాడారు, బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు, బ్రిడ్జి లేనిపక్షంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు, బ్రిడ్జి ఏర్పాటు చేసేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు, అవసరమైతే ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా బ్రిడ్జి నిర్మాణానికి లెటర్ ఇప్పిస్తామని అధికారులకు తెలిపారు. దానికి అధికారులు సానుకూలంగా స్పందించారని బ్రిడ్జి నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో కురిమిద్ద గ్రామ మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, నాయకులు పుట్ట శేఖర్, రవి, భాస్కర్, సుభాన్, ప్రజలు తదితరులు ఉన్నారు.

## అసంపూర్తిగా ఉన్న రోడ్లను పరిశీలించిన చిన్నారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో చిట్యాల రోడ్డులో అసంపూర్తిగా ఉన్న రోడ్లను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి బ ం ద, వా ం ం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చాలా రోజుల నుండి చిట్యాల రోడ్డులో కొంత భాగం పెండింగ్లో ఉందని, వెంటనే పూర్తిచేసే ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. చింతల హనుమాన్ దేవాలయం గతంలో వరదల వల్ల మునిగిపోయిందని గుడి వైపు వరద నీరు పోకుండా రివిట్ మెంట్ తొందరలోనే నిర్మాణం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ పరశురాం, కోట్ల రవి, చెన్న రాములు, కోళ్ల వెంకటేష్ , మలగుట్ట యాదయ్య, వెంకటేశ్వర్ రెడ్డి ,కమ్మర్ మియా, దయాకర్, రోహిత్, నరసింహ, అక్షయ, సత్యం, గోపాల్పేట్ మండల అధ్యక్షులు గణేష్ గౌడ్,పెబ్బేరు మండల అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు, వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ, మెంటపల్లి రాములు దళిత నాయకులు ఉన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం ధరణి పోర్టల్ లో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్ పై సమీక్షించారు. 58 దరఖాస్తులు పెండింగ్ లో నున్నట్లు,రిపోర్ట్ లు ఆప్ లోడ్ చేయనున్నట్లు తహశీల్దార్ నాన్య నాయక్ తెలిపారు. పెండింగ్ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిర్దవారులు కిరణ్ కుమార్, గాయత్రి తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**- బాలానగర్ నుండి గంగాపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను త్వరలో శంకుస్థాపన చేస్తాం...!**

**- నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**







**బాలానగర్ మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఈమేరకు బాలనగర్ మండలంలోని మన్నెగూడ తాండ, పెద్దబావి తండా గ్రామపంచాయతీల నూతన భవనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. గత ప్రభుత్వంలో అన్ని స్థాయిలలో అవినీతి అక్రమాలు జరిగాయని ! గ్రామాలను పట్టించుకున్న పాపను పోలేదని ! విమర్శించారు. గత ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి పనితీరు చాలా తేడా ఉంటుందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని సామాన్యులకు న్యాయం చేయడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటామని తెలిపారు. త్వరలోనే బాలానగర్ నుండి గంగాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నామని, ఈ కార్యక్రమానికి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అలాగే బూర్గుల గ్రామం నుంచి హేమాజీపూర్ వయా లింగారం నుంచి పెద్ద రేవల్లి గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు కూడా చేపట్టబోతున్నట్లు తెలిపారు. ప్రజలు పాలకుల పనితీరును గమనిస్తున్నారని, తాము చేసే పని చెబుతాము తప్ప చేయని పనిని చెప్పుకోమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల వాల్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడిగుట్ట శంకర్ నాయక్, ఎంపిటీసీ వెంకట్రామ్ నాయక్, సాదు వెంకట్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ విజయ కుమారి, వెంకటేశ్వర రెడ్డి, హరి సింగ్ నాయక్ , వెంకట్ రెడ్డి, బుజ్జా నాయక్, కాంట్రాక్టర్ చంద్రశేఖర్ నాయక్, మోహన్ నాయక్, బాబు నాయక్, చంద్రమౌళి, శ్రీనాథ్, హనుమంతు నాయక్, రిటైర్డ్ ఏఎస్పీ హతిరం నాయక్, ఉప సర్పంచ్ సోమ్లా నాయక్, గోపాల్ నాయక్, రాజు నాయక్, రవి నాయక్, జే వెంకట్ నాయక్, హెద్యా నాయక్, సుమన్ నాయక్ , సేవా, బాసు నాయక్, రాఘవేందర్ గౌడ్, లింగం, కాంట్రాక్టర్లు హన్నా నాయక్, భగ్య నాయక్, పంచాయతీ కార్యదర్శులు, వెంకటేష్, వినయ్ గౌడ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల సేవలు మరువలేనివి : ఘనంగా ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటిసిల సన్మానం

**- కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తాం అని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎంపీపీ. జడ్పిటిసి. ఎంపిటిసిల పదవి కాలం ముగియడంతో ఎమ్మెల్యే వారికి ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ 20 మంది లబ్ధిదారులకు చెక్కులను ఆయన అందించడం జరిగింది. వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటడం జరిగింది అనంతరం ఐమాక్స్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సేవలు మరువలేనివని గత 5. ఏండ్లుగా చిన్నచితకుంట మండలంలోని ఎంపీపీ జడ్పిటిసి. వైస్ ఎంపీపీ. కోఆప్షన్ సభ్యుడు ఎంపిటిసిలు. ప్రజల కోసము ఎన్నో సేవలు చేయడము జరిగిందని వారి సేవలు మర్చిపోలేనివని ఎమ్మెల్యే అన్నారు గత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అప్పుల కుప్పగా మారిందని, అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో కళ్యాణ లక్ష్మి కి సంబంధించిన చెక్కు లకు ఏవిధమైన ఆటంకం కలుగకుండా ఉండేందుకు చర్యలు తీసుకొని ఆడబిడ్డల తల్లులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది అని ఆయన స్పష్టం చేశారు. ఏ తల్లి తండ్రి కూడా ఆడబిడ్డలకు పెళ్లి చేసి అప్పుల పాలు కాకూడదనే మంచి ఆలోచనతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు మహిళల అభ్యున్నతి కోసం తీసుకొస్తుందనీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ హర్షవర్ధన్ రెడ్డి జెడ్పిటిసి వట్టెం రాజేశ్వరి. రాము. తహసిల్దార్ సి. కృష్ణయ్య. ఎంపీడీవో సుధాకర్ రెడ్డి. ఎంఈఓ లక్ష్మణ్ సింగ్. వైస్ ఎంపీపీ. కే సుమతి. రమేష్. కో ఆప్షన్. సభ్యుడు. మహమూద్. అప్పంపల్లి విండో చైర్మన్ సురేందర్ రెడ్డి. మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ






**చారకొండ, మేజర్‌న్యూస్:** సంక్షేమం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవి కాలం గురువారం ముగియనుండడంతో బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ గుండె నిర్మల విజేందర్ గౌడ్ అధ్యక్షతన విడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జడ్పీ వైస్చర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ లు హాజరయ్యారు. చారకొండ మండలం నూతనంగా ఏర్పడడంతో ప్రభుత్వ కార్యాలయాలకు 5 ఎకరాల ప్రభుత్వం భూమిని గుర్తించి అక్కడే అన్ని కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని మండల కాంప్లెక్స్ భవణాలకు రూ. 29 కోట్లు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. మండలంలోని గోకారం పెద్ద చెరువును గత ప్రభుత్వం రిజర్వాయర్ పేరుతో తొలగించడంతో రైతులు, మత్స్య కారులు నష్టపోయారని గోకారం పెద్ద చెరువు గురించి కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డితో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి 6 నెలల్లో పూర్తి చేయించే విధంగా చర్యలు తీసుకొంటామని అన్నారు. మండలంలోని శిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని రూ. 100 కోట్లతో అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు సీఎం రేంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ ప్రాంత బిడ్డ అయిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సహకారంతో అచ్చంపేట నియోజికవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎం. పీపీ గుండె నిర్మల విజేందర్ గౌడ్ దంపతులకు, వైస్ ఎంపీపీ నకినమోని బక్కమ్మ యాదవ్, ఎంపీటీసీలు గ్యార లక్ష్మణ్, లక్ష్మణానాయక్, లలితబాల్సింగ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సలీంలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ లు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండల కేంద్రంలో నూతన గ్రామ పం చాయతీ భవణాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ లు ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కేసీ ప్రమీల, ఎంపీడీవో ఇసాక్ హుసేన్, ఆయా శాఖల మం డల. గ్రామాల అధికారులు, చారకొండ మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్రాంగౌడ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి అంజయ్య, మండల యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ జెల్ల కృష్ణయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ భీముడు నాయక్, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు, రంగారెడ్డి, ఆంబోతు నరేష్ నాయక్, నరేందర్రెడ్డి. వివిధ పార్టీ నాయకులు రాణి నరేందర్ రెడ్డి, చింతపల్లి చండీశ్వర్ గౌడ్, తన్నీరు రామకృష్ణ కేశ మౌని మధు గౌడ్, మహేష్ గౌడ్, ఆరేళ్ల పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757